క్లుప్తంగా

మిర్చికి అధిక ధర

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్లో మిర్చికి అధిక ధర పలికిందని ఏఎంసీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, వైస్ చైర్మన్ గుండా రాజశేఖర్ సోమవారం తెలిపారు. రైతులు 1,192 క్వింటాళ్ల మిర్చిని విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర క్వింటాలుకు రూ.23,670, కనిష్ట ధర రూ.13,415 పలికిందన్నారు.

సర్పంచ్‌ను అభినందించిన ఎమ్మెల్యే



డోర్నకల్/చిన్నగూడూరు: చాప్లాతండా సర్పంచ్ బానోత్ పాండునాయక్ సోమవారం ఉగ్గంపల్లిలో ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రాష్ట్ర స్థాయి ఉత్తమ పంచాయతీ పురస్కారం అందుకున్న సర్పంచ్ తమ పాలకవర్గంతో ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అపర్ణ, ఎంపీఓ మీర్జా మున్వర్‌బేగ్, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, ఉపసర్పంచ్ మోహన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్

చిన్నగూడూరు: తొర్రూర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా లాలు నాయక్ ఎన్నికైన సందర్భంగా సోమవారం మండలంలోని ఉగ్గంపల్లిలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆయూబ్‌పాషా, తదితరులు ఉన్నారు.

మహావీర్ జయంతి



డోర్నకల్/గార్ల: జైనుల ఆరాధ్య దైవం భగవాన్ మహావీర్ జయంతి వేడుకలను సోమవారం జైనులు ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహావీర్ భగవాన్ విగ్రహాన్ని పట్టణ వీధుల్లో ఊరేగించారు.

అంబేడ్కర్ ఆశయసాధనకు కృషి



కేసముద్రం: డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రముఖ కవి, గాయకుడు జయరాజ్ పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలోని అభ్యుదయ రైతు సంఘం భవనంలో మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ.. బహుజనుల అభివృద్ధి కోసం ఆలోచించి రిజర్వేషన్ సౌకర్యం కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేడ్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామసంజీవరావు, జిల్లా కార్యదర్శి నీరుడు సామెలు, పోలెపాక నాగరాజు, ఉపాధ్యక్షుడు మందుల క్రిష్ణమూర్తి, తప్పెట్ల వీరన్న, కనకం బాబు, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్‌కుమార్, వివిధ పార్టీల, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చట్టబద్ధత కల్పించాలి

మహబూబాబాద్ అర్బన్: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్యమాదిగ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో సోమవారం నిరసన వ్యక్తం చేసి బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి వినోద్‌రెడ్డి, ఎంఎస్పీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ చాగంటి రమేష్ పాల్గొన్నారు.

వేగవంతం చేయాలి

మహబూబాబాద్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేసి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మల్లయ్య, యాకయ్య, మోహన్‌రావు, కుమార్, మహేష్, హరీశ్, పాల్గొన్నారు.

పోరాట యోధురాలు బేబక్క

నెహ్రూసెంటర్: ఆదివాసీ హక్కుల, పోడు భూముల రక్షణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన పోరాట యోధురాలు బేబక్క అని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి అయిలయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య భవన్‌లో బేబక్క సంతాప సభ పుల్లన్న అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, బొమ్మనబోయిన అనసూర్య, బాబు, పాల్గొన్నారు.

'పది' పరీక్షలు షురూ..

జిల్లా వ్యాప్తంగా సోమవారం పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులను ఉపాధ్యాయులు తనిఖీ చేసి లోనికి పంపించారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా కేంద్రాల వద్ద పోలీసులు విధులు నిర్వహించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని విధాలుగా ఏర్పాట్లు పూర్తి చేశామని అధికారులు తెలిపారు. నర్సింహులపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ 10వ తరగతి పరీక్ష కేంద్రంలో తల్లి పరీక్ష రాయడానికి వెళ్లడంతో చిన్నారి పాప అమ్మమ్మ ఒడిలో కన్పించింది. దీంతో పలువురు ఆసక్తిగా చూశారు.

– సాక్షి నెట్‌వర్క్



నర్సింహులపేట మోడల్ స్కూల్ సెంటర్ వద్ద తల్లి పరీక్షకు వెళ్లడంతో అమ్మమ్మ ఒడిలో బిడ్డ..



తొర్రూరు: చెర్లపాలెం పాఠశాలలో పరీక్ష కేంద్రానికి వెళ్తున్న విద్యార్థులు



మరిపెడ: జెడ్పీ హైస్కూల్‌లో తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయుడు



గార్లలోని గిరిజన ఆశ్రమ పాఠశాల పరీక్ష కేంద్రం వద్ద..



గూడూరు: పరీక్ష కేంద్రంలో హాజరుశాతం పరిశీలిస్తున్న తహసీల్దార్



దంతాలపల్లి: విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఎస్సై జగదీష్



కురవి: బాలికలకు ధైర్యం చెబుతున్న మహిళా కానిస్టేబుల్



కేసముద్రంస్టేషన్ పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు



డోర్నకల్: కాలు విరిగిన కుమారుడిని తీసుకెళ్తున్న తండ్రి



డోర్నకల్: పరీక్ష కేంద్రంలోకి పరుగులు తీస్తున్న విద్యార్థులు



నర్సింహులపేట మోడల్ స్కూల్‌లో తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయుడు



బయ్యారం: విజయ సంకేతం చూపిస్తున్న విద్యార్థులు



కొత్తగూడ: విద్యార్థులకు ధైర్యం చెప్పి పంపుతున్న ఏటీడీఓ భాస్కర్

దొడ్డి కొమురయ్యకి ఘన నివాళి

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి పురస్కరించుకొని టీపీటీఎఫ్ అధ్యక్షుడు చుంచు శ్రీశైలం దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి సోమవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బాలాష్టి రమేష్, జిల్లా బాధ్యులు బొల్లం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్, నాయకులు పాల్గొన్నారు. బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో కొమురయ్య జయంతి వేడుకలు నిర్వహించారు.

కేసముద్రం: మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గట్టయ్య, కార్యదర్శి కుమార్, కుమార్, వెంకన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: నివాళులర్పిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

ఆరోగ్య గ్రామంగా రూపుదిద్దుతాం..



డోర్నకల్: చాప్లాతండాలో గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు

డోర్నకల్: చాప్లాతండా గ్రామాన్ని సంపూర్ణ ఆరోగ్య గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చాప్లాతండా సర్పంచ్ బానోత్ పాండునాయక్ తెలిపారు. మండలంలోని చాప్లాతండా గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం శిశుమాసోత్సవాలు న్విహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోహన్, సూపర్‌వైజర్ నీరజారాణి, కార్యదర్శి సంపత్, ఏఎన్ఎం రాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు సరోజ, విజయ, కల్పన పాల్గొన్నారు.

కురవి: బలవంతమైన పౌష్టికాహారం గర్భిణిలకు, చిన్నారుల ఆరోగ్యానికి బలం చేకూరుతుందని ఎంపీపీ గుగులోత్ పద్మావతి అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో మాతా శిశు మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్పెషల్ అధికారి నర్మద, సర్పంచ్ నూతక్కి పద్మ, సీడీపీఓ ఎల్లమ్మ, విరాజిత, సూపర్‌వైజర్ రమణ, ఏపీఎం కిరణ్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఉపసర్పంచ్‌ను తొలగించాలని వినతి

పెద్దవంగర: మండలంలోని రామచంద్రు తండాలోని గ్రామ పంచాయతీలో వార్డు సభ్యులు ఉపసర్పంచ్ జాటోతు అమలను తొలగించాలని వ్యతిరేకంగా తీర్మానం చేస్తూ వినతిపత్రాలను ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముందస్తు తీర్మానాలు, అనుమతి లేకుండా పంచాయతీ 14వ ఆర్థిక సంఘం, ఎస్ఎఫ్‌సీ నిధులు సర్పంచ్‌తో కలిసి కొన్నేళ్లుగా మాయం చేస్తున్నారన్నారు. వార్డు సభ్యులు జాటోతు కిషన్, సుగుణ, శ్రీలత ఉన్నారు.

ఉప సర్పంచ్‌పై అవిశ్వాసానికి దరఖాస్తు

నెల్లికుదురు: మండలంలోని శ్రీరామగిరి ఉప సర్పంచ్ గంజి గోవర్ధన్‌పై అవిశ్వాస తీర్మానం కోసం మెజార్టీ వార్డు సభ్యులు సోమవారం తొర్రూర్ ఆర్డీఓ కార్యాలయంతోపాటు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు చేశారు.

మార్కెట్ ఆదాయం రూ.5.82 కోట్లు

కేసముద్రం: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు 2022–23 సంవత్సరానికిగాను, రూ.5,82,28,678 ఆదాయం వచ్చినట్లు మార్కెట్ చైర్‌పర్సన్ నీలం సుహాసిని తెలిపారు. సోమవారం మార్కెట్ ఆదాయం, మార్కెట్ చెల్లించాల్సిన వివరాలు ఆమె వెల్లడించారు. కాగా మార్కెట్ ఫీజు కింద ఆదాయం రూ.2,06,18,860లు, డైరెక్ట్ ఫీజు కింద రూ.65,99,715లు, మరిపెడ చెక్‌పోస్టు నుంచి రూ.1,57,45,020లు, కేసముద్రంవిలేజ్ చెక్‌పోస్టు నుంచి రూ.13,77,929లు, ప్రభుత్వ కొనుగోళ్ల ద్వారా రూ.1,12,26,864లు, గోదాం అద్దె రూ.23,08,842లు, ప్రభుత్వ కొనుగోళ్లల్లో కమీషన్ కింద రూ.3,51,448ల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఇక తొర్రూరు, ములుగు మార్కెట్‌ల నుంచి మూడేళ్ల క్రితం కేసముద్రం మార్కెట్ రూ.3కోట్ల అప్పు తీసుకోగా, ఇప్పటి వరకు వడ్డీ రూ.99లక్షలు చెల్లించాల్సి ఉన్నట్లు తెలిపారు. 10 శాతం సెంట్రల్ మార్కెట్ ఫండ్ రూ.58,17,723లు, 20శాతం పెన్షన్ కంట్రిబూషన్ కింద రూ.1,11,13,676లు, మార్కెట్‌లో జరుగుతున్న నిర్మాణాలకు రూ.85 లక్షలు చెల్లించాల్సి ఉందని ఆమె తెలిపారు. కాగా ట్రెజరీ బ్యాలెన్స్ రూ.2,39,43,607లు ఉన్నట్లు ఆమె తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న చైర్‌పర్సన్ సుహాసిని

రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం

గార్ల: రైతుల పంట రుణామాఫీ నేటికీ అమలు చేయని ప్రభుత్వ తీరును నిరసిస్తూ కాంగ్రెస్ ఎంపీటీసీలు సర్వసభ్య సమావేశాన్ని బాయ్‌కాట్ చేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎం.శివాజీచౌహాన్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం రసాభాసగా కొనసాగింది. రైతులకు నేటికీ రైతుబంధు ఇవ్వకపోవడంతో సమావేశం ప్రారంభం కాగానే కాంగ్రెస్ ఎంపీటీసీ మాళోత్ వెంకట్‌లాల్ ఈ సమస్యలను లేవనెత్తగా అధికారుల నుంచి సరైన సమాధానం రాకపోవడంతో సమావేశాన్ని బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించి మరో కాంగ్రెస్ ఎంపీటీసీ పి.సుజాతతో కలిసి వెళ్లిపోయారు. సమావేశంలో జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ, ఎంపీడీఓ రవీందర్, తహసీల్దార్ ఈ.రాము, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు రమేష్, సుగుణాదేవి, కోఆప్షన్ ఎండి.ఖదీర్, సర్పంచ్‌లు మోతీలాల్, సక్రు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



ఏఓతో వాగ్వాదం చేస్తున్న ఎంపీటీసీ వెంకట్‌లాల్

11న పేపర్ లీకేజీపై మహాదీక్ష

మహబూబాబాద్ అర్బన్: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేపర్ లీకేజీతో నష్టపోయిన ప్రతి నిరుద్యోగికి రూ.50వేల ఆర్థిక సాయం అందించాలన్నారు. ఈనెల 11న ఇందిరాపార్క్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పేపర్ లీకేజీపై మహాదీక్ష నిర్వహిస్తున్నామని, దీనికి విద్యార్థులు, నిరుద్యోగులు హాజరు కావాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి సాయికుమార్, వీరబాబు, సహాయ కార్యదర్శులు గుగులోత్ సూర్యప్రకాశ్, గంధసిరి జ్యోతిబస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభివృద్ధి కార్యకర్తల బాధ్యత

- డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

డోర్నకల్: బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి పార్టీ నాయకులు, కార్యకర్తలందరి బాధ్యతగా భావించాలని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ తెలిపారు. ఈ నెల 10న డోర్నకల్‌లో నిర్వహించనున్న పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికల సమయం సమీపిస్తున్నందున బీఆర్ఎస్ పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు పార్టీకి ఆత్మీయులని తెలిపారు. వ్యవసాయం, విద్యుత్, విద్య, వైద్యం లాంటి సౌకర్యాలతో పాటు సంక్షేమ పథకాల అమలుపై ప్రజలలో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. కొన్ని గ్రామాల్లో నాయకుల మధ్య విభేదాలు ఉన్నట్లు తనకు తెలుసునని.. అందరూ కలిసి పనిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నున్నా రమణ, ఎంపీపీ ధరంసోత్ బాలునాయక్, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, పీఏసీఎస్ చైర్మన్ భిక్షంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

సంక్షిప్త సమాచారం

గ్రామాభివృద్ధికి సహకరించాలి

తొర్రూరు రూరల్: గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు రాజకీయాలకు అతీతంగా అందరు సహకరించాలని సర్పంచ్ పోసాని పుష్పలీలా అన్నారు. సోమవారం మండలంలోని వెలికట్ట గ్రామ పంచాయతీ వద్ద గ్రామసభను నిర్వహించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉప సర్పంచ్ దీకొండ యాకన్నగౌడ్, వార్డు సభ్యులు రజిత, రాము, శ్రావణి, శంకర్, రవి, పుష్పలీలా, రాధిక, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాషాయ జెండా ఎగురవేస్తాం

దంతాలపల్లి: డోర్నకల్ నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేస్తామని డోర్నకల్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అల్లం సాయి, చింత శివకుమార్, ఉమేష్, శ్రీనువాస్, రాణిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్



తొర్రూరు రూరల్: తెలంగాణ యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని పోలెపెల్లి గ్రామానికి చెందిన పయ్యావుల ప్రవీణ్‌ను నియమిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజ్‌యాదవ్ సోమవారం తెలిపారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని డీఆర్డీఏ కార్యాలయంలో వీఓఏల సమస్యలు పరిష్కరించాలని ఏపీడీ వెంకట్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్లు చింత మౌనిక నీలం కృష్ణవేణి, నాయకులు కుంట ఉపేందర్, శోభ, పవన్ పాల్గొన్నారు.

రుణాలు ఇవ్వాలి

గార్ల: ట్రైకార్ యూనిట్లకు ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ శశాంకకు బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న వినతిపత్రం అందజేశాడు. సంతోష్, పాండు ఉన్నారు.

కల్యాణ లక్ష్మి పేదలకు వరం

పెద్దవంగర: మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన లక్ష్మి, గీత, వీరమ్మలకు మంజూరైన మూడు కల్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం ఆర్ఐ లస్కర్‌తో కలిసి వైస్ ఎంపీపీ కల్పన, సర్పంచ్ జమున పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు పరశురాం, మహేందర్, ఇంద్రమ్మ పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్త సమ్మేళనానికి రావాలి

కురవి: మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో ఈనెల 5వ తేదీన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరగబోయే ఆత్మీయ సమ్మేళనానికి ప్రతీ కార్యకర్త తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటలాలయ్య సోమవారం పిలుపునిచ్చారు కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎర్రంరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు పిచ్చిరెడ్డి, రవినాయక్, రాజునాయక్, రమేష్, పాల్గొన్నారు.

రూరల్ ఎస్సైగా రాంచరణ్

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ రూరల్ ఎస్సైగా రాంచరణ్ సోమవారం విధుల్లో చేరారు. వరంగల్ కమిషనరేట్ నుంచి ఎస్సై రాంచరణ్ బదిలీపై మహబూబాబాద్ రూరల్ పోలీసు స్టేషన్‌కు ఎస్సైగా వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేసిన ఎస్సై అరుణ్ కుమార్ జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీ అయ్యారు.

రూ.50వేల విరాళం అందజేత

కురవి: మండల కేంద్రంలోని పెద్ద చెరువు కట్టపై యాదవ కులస్తుల ఆరాధ్యదైవం గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ బాధ్యుడు మాలోత్ నెహ్రూనాయక్ రూ.50వేల విరాళాన్ని అందజేశాడు. నాయకులు లాలునాయక్, మహేందర్‌రెడ్డి, వీరభద్రం, రాందాస్, ఆలయ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

గోవుల పంపిణీ

కేసముద్రం/దంతాలపల్లి: ఇనుగుర్తి మండలంలోని తారాసింగ్ తండాజీపీలో మహాలక్ష్మీ గోశాల ఆధ్వర్యంలో 10మంది రైతులకు, ఉచితంగా 20ఆవులు, లేగదూడలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, దుర్గంరోజా, తిరుపతిరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ప్రారంభం

మరిపెడ: మరిపెడలోని మొదటి వార్డులో సోమవారం కంటివెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూరరవికుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యాధికారి గుగులోతు రవికుమార్, మున్సిపల్ కమిషనర్ రాజు, డాక్టర్ హారిక పాల్గొన్నారు.

పెద్దవంగర: మండలంలోని ఎల్బీతండాలోని జీపీ కార్యాలయంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ప్రారంభించారు. ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ తార పాల్గొన్నారు,

విజయవంతం చేయాలి

మహబూబాబాద్ అర్బన్: ఈనెల 5,11,14 తేదీలలో జరుగనున్న జగ్జీవన్‌రాం, పూలే, అంబేడ్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఎస్సీ సంక్షేమశాఖ అధికారి ఆర్.సన్యాసయ్య అన్నారు. సంఘ కార్యాలయంలో సోమవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మంగళపల్లి కన్న, ఎల్లయ్య, ఉపేంద్రం, శ్రావణ్, కిషన్‌నాయక్, లక్ష్మణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి దర్శించుకున్న ఎంపీ

మహబూబాబాద్ రూరల్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి సన్నిధిలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత సోమవారం దర్శించుకున్నారు. ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు. ఎంపీ వెంట పార్టీ రాష్ట్ర నాయకురాలు కటికనేని హరిత, కేఎస్ఎన్ రెడ్డి, ముత్యం వెంకన్న గౌడ్, రాజబాబుగౌడ్, హర్షతేజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ వర్ధంతి

గూడూరు/మరిపెడ రూరల్: మండలంలోని మచ్చర్ల ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య, బాలయ్య, గోవర్ధన్, బుచ్చిరాములు, దశరథ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

దంతాలపల్లి: పర్యావరణ పరిరక్షణను ప్రతి విద్యార్థి తమ బాధ్యతగా తీసుకొని మొక్కలను పెంచాలని పర్యావరణ శాస్త్రవేత్త ఉమామహేశ్వర రెడ్డి అన్నారు. సీజీఆర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దంతాలపల్లి జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పర్యావరణం అవగాహన కల్పించారు.

మానుకోటలో నాలుగు చోట్ల చోరీలు

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని నాలుగు ప్రాంతాల్లో చోరీలు జరుగగా రూ.14వేల నగదు, విద్యుత్ వైరు అపహరణకు గురయ్యాయి. చోరీలన్ని కూడా ఒకే రోజు అర్ధరాత్రి నుంచి తెల్లవారు జాము సమయం వరకు జరిగాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా కేంద్రంలోని బ్యాంక్ కాలనీ రోడ్డులో గల కృష్ణవేణి కిండర్ కింగ్‌డమ్ స్కూల్లో చోరీ జరిగి రూ.6 వేల నగదు అపహరణకు గురైంది. విక్రం నగర్ కాలనీలో నివాసం ఉండే ఉపాధ్యాయుడు కుదురుపాక నర్సయ్య ఇంట్లో చోరీ జరిగి రూ. 8వేల నగదు, సిగ్నల్ కాలనీలో బానోత్ లింగ్యా ఇంటిలో విద్యుత్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లారు. అదే విధంగా రాపాక పద్మ ఇంట్లో చోరీకి పాల్పడ్డ నిందితులు ఏమి దొరకపోవడంతో సామన్లు చిందరవందరగా పడవేసి వెళ్లారు. చోరీకి పాల్పడిన వ్యక్తులు అన్ని చోట్ల కూడా తలుపులకు ఉన్న బేడాలను కోసినట్లు పోలీసులు గుర్తించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు సంఘటన స్థలాలను పరిశీలించారు.